నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 360 | బుధవారం, 27 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచండి..



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** వర్షాల సీజన్ ప్రారంభమవుతుండటంతో రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) కోరింది. రామోజీ ఫిలిం సిటీ పరిధిలోని 700 మంది పేదలకు ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసింది. కనీస వేతనాల పెంపులో లోపాలు న్నాయనీ, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హై స్కిల్డ్ కార్మికులకు ప్రయోజనం కలిగేలా, డీఏ విషయంలో న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసింది. సామినేని రామారావు హత్య కేసులో నిందితులను శిక్ష?ంచే విషయంలో జాప్యం జరుగుతున్నదనీ, సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, టి.సాగర్, నున్నా నాగేశ్వరరావు, పి.ప్రభాకర్, మల్లు లక్ష్మి, మధిర డివిజన్ కార్యదర్శి గోపాలరావు, సామినేని స్వరాజ్యం, తదితరులు భేటీ అయ్యారు.సీఎం దృష్టికి పంటల కొనుగోళ్లతో పాటు పలు ప్రజా సమస్యలను తీసుకెళ్లారు. అనంతరం జాన్‌వెస్లీ మీడియాతో మాట్లాడి భేటీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఖమ్మం జిల్లా పాతర్లపాడు మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) సీనియర్ నేత సామినేని రామారావును రాజకీయ కక్షతో కిరాతకంగా నరికి చంపి ఏడు నెలలు గడుస్తున్నా నిందితులను అరెస్ట్ చేయకపోవడం, పిటిషన్ ఇచ్చినా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని సీఎం దృష్టికి తీసుకెళ్లగా అధికారులతో చర్చించి సిట్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం దాదాపు 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రోడ్ల మీద ఉందనీ, మార్కెట్లలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, వర్షాలు వస్తే పంట దెబ్బతినే ప్రమాదం ఉందని తమ బృందం సీఎం దృష్టికి తీసుకెళ్లిందని చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగతరం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఎం వివరించారని తెలిపారు. ఇటీవల కార్మికుల కనీస వేతనాలకు సంబంధించి ప్రభుత్వం చేసిన సవరణలు కేవలం 'అన్‌స్కిల్డ్ వర్కర్లకు మాత్రమే కొంతవరకు ఉపయోగపడేలా ఉన్నాయని, సెమీ-స్కిల్డ్, స్కిల్డ్, హై-స్కిల్డ్ కార్మికులకు ప్రయోజనం చేకూరలేదని ఎత్తిచూపామన్నారు. కరువు భత్యం కూడా సరైన పద్ధతిలో లేదనీ, ఈ అసమానతలను పరిశీలించి సరిచేయాలని సీఎంను కోరగా వాటిని సరిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారని చెప్పారు. (మిగతా 2లో..)

## మరో మూడు రోజులు ఎండలు..



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. నిన్న నల్గొండ జిల్లా వేములపల్లిలో 46.5డీజ అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. భద్రాద్రి, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో కూడా సుమారు 46.4డీజ వరకు నమోదయ్యాయి. రాబోయే 3 రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి

### కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల డిమాండ్ కార్మిక శాఖ కమిషనర్‌కు వినతి

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనాలు సవరించి పెంచాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం రాష్ట్ర కార్మిక శాఖ జేసీఎల్ శ్యాంసుందర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజాద్. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎల్. పద్మ ఐ.ఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు దానకర్ణాచారి, ఏఐయూటీయూసీ రాష్ట్ర ఇన్ భరత్, సీఐటీయూ ఉపాధ్యక్షులు జె. మల్లిఖార్మన్, రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కార్యదర్శులు కూరపాటి రమేష్, పాలడుగు సుధాకర్, ఐఎఫ్‌టీయూ నాయకులు అనూరాధ, అరుణక్క, ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు వై. సోమన్న తదితరులు పాల్గొన్నారు. 2021లో కనీస వేతనాల సలహా మండలి సిఫార్సులను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ప్రకటించిన 78 షెడ్యూల్ ఎంప్లాయిమెంటులో కనీస వేతనాలను పెరిగిన ధరలకు అనుగుణంగా



సవరించి జీవోలు విడుదల చెయ్యాలని కోరారు. రాష్ట్రంలో షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంటులో కనీస వేతనాల పెంపుదల చాలాకాలంగా పెండింగలో ఉన్నదని పేర్కొన్నారు. సీఎం రేవంత్రెడ్డి ఈ నెల 21న రాష్ట్రంలో కనీస వేతనాలు పెంచుతున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. కనీస వేతనాలను రాష్ట్రంలో మూడు జోన్లుగా విభజించారని తెలిపారు. దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. వేతనాలను నాలుగు కేటగిరీలుగా విభజించి అన్ని రంగాల్లో ఒకే రీతిలో వేతనాలు పెంచడం వల్ల గతంలో వివిధ ఎంప్లాయిమెంట్‌లో వివిధ రకాల పనులకు వేరు వేరుగా వేతనాలు చెల్లించే పద్ధతి లేకుండా పోతోందని తెలిపారు. కనీస వేతనాల పెంపుదల సందర్భంగా కరువుభత్యం గురించి ప్రస్తావన చేయలేదని గుర్తు చేశారు. పెరిగిన వేతనాలు కూడా నాలుగు కేటగిరీల్లో అన్‌స్కిల్డ్ వర్కర్‌కు రూ.14వేలు, సెమీస్కిల్డ్ వర్కర్ కు రూ.15వేలు, స్కిల్డ్ వర్కర్ కు రూ.16,500లు, హైస్కిల్డ్ వర్కర్ కు రూ.18వేలు పెంచినట్లుగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.

## ఒక్క ఇందిరమ్మ ఇల్లు నిర్మించిందా

### కాంగ్రెస్ పార్టీ నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా .. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**వాస్తవ తెలంగాణ** :హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇల్లు అయిన నిర్మించిందా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. అలా నిర్మించినట్టు నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సర్ ప్రక్రియ సర్వేతో ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటికి అధికారులు వచ్చినప్పుడు సరైన వివరాలు ఇవ్వాలని, ప్రతి ఓటరునూ అప్రమత్తం చేయాలని చెప్పారు. ఎన్ఐఆర్‌కు సంబంధించి ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. “ఓటు మీ హక్కు” అని పేర్కొంటూ, ఇంటికి అధికారులు వచ్చినప్పుడు సరైన వివరాలు ఎలా ఇవ్వాలి.. ఓటు హక్కును ఎలా కాపాడు కోవాలనే అంశాలపై కార్యకర్తలు, ప్రజలకు సూచనలు చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కార్యకర్తలు సైనికుల్లా పని చేసి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలను బీఆర్ఎస్ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, వారిని ఆదుకునే బాధ్యత పార్టీ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజల్లో ఉంటూ కష్టపడే నాయకులకే కార్పొరేటర్ టికెట్ కచ్చితంగా దక్కుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో, అప్పటి మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు.

## పింఛన్ మొత్తాన్ని రూ.4016కు పెంచాలి

- అర్హులందరికీ ఇవ్వాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ
- ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మహాధర్నా

2




## నియోజకవర్గానికో మహిళా సూపర్ బజార్


- మండల కేంద్రాల్లో రైస్ మిల్లులు, గోదాంలకు స్థలాలు
- మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి రూ.10 వేల కోట్లు చెల్లించాం
- 29 నెలల్లో మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల రుణాలు :?ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి
- 8 వేల సమాఖ్య భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన

2



## ఇందిరమ్మ పేరు పలికే అర్హత లేదు

### డబుల్ బెడ్రూం ఇండ్లు లేని గ్రామాల్లో ఓట్లు అడగొద్దు కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** సొంత చెల్లి, బావ ఫోన్‌లు కూడా ట్యాప్ చేసిన కేటీఆర్‌కు ఇందిరమ్మ పేరు పలికే అర్హత కూడా లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ట్వీట్ చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏండ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇండ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏంటో గ్రామాల్లోకి వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు హితవు పలికారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. వచ్చేనెల ఒకటిన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని ఈనెల23న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించామని తెలిపారు. రాజకీయ సన్యాసం తీసుకుంటా అంటున్న కేటీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడగొట్టి, లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చి, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాల్లో కూడా ఓడగొట్టిన ప్రజలంతా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగబోదని స్పష్టం చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగొద్దని కేటీఆర్‌కు పొంగులేటి సవాల్ విసిరారు.

## కనీస వేతనాల పెంపును సవరించాలి

- హైదరాబాద్‌లో గుడిసెలు వేసుకున్న 20 వేల
- మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టివ్వాలి
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి
- రైతు భరోసా నిధులను విడుదల చేయండి
- సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఐ బృందం వినతి7



# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచండి..

(మొదటిపేజీ తరువాయి)

రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని నెరవేర్చాలనీ, వెంటనే రాష్ట్ర అవతరణ దినోత్సవం వరకల్లా నోటిఫికేషన్లను జారీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశామన్నారు. ప్రాజెక్టులకు సేకరిస్తున్న అసైన్డ్ భూముల రైతులకు పట్టాభూముల వారితో సమానంగా పరిహారం ఇవ్వడం లేదని విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరామన్నారు. అసైన్డ్ భూములు ఎక్కువగా దళితులు, పేదల వద్దనే ఉన్నాయనీ, వారికి అన్యాయం చేయొద్దనీ, వారికి పట్టా భూములతో సమానంగా పరిహారం ఇవ్వాలని సీఎంకు విజ్ఞప్తి చేశామన్నారు. రామోజీ ఫిలిం సిటీ పరిధిలో పేదలకు 700 ఇళ్ళస్థలాల పట్టాలు వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చారనీ, ప్రస్తుతం ఫిలిం సిటీ యాజమాన్యం అక్కడ కాంపౌండ్ వాల్ కట్టి, సెక్యూరిటీని పెట్టి పేదలను ఇళ్లు కట్టుకోనివ్వడం లేదనే విషయాన్ని సీఎంకు వివరించామన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ నెల రోజుల్లో అధికారులతో మాట్లాడి ఇండ్ల స్థలాలను పేదలు దక్కేలా తగిన చర్యలు తీసుకుంటామనీ, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మూసీ నది పక్కన లేదా బఫర్ జోన్లలో ఉండే పేదల ఇండ్లను కూల్చివేసే చర్యలపై కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వ పాఠశాలు, కళాశాలల్లో మౌలిక వసతులు, టీచర్స్, లెక్చరర్స్, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరామని చెప్పారు. ప్రయివేటు విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తూ ప్రజల నుంచి ఏటా రూ. 25,000 కోట్లకు పైగా దోచుకుంటున్నాయని సీఎం ఎదుట ప్రస్తావించామన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య సేవలను మెరుగుపరచాలని విన్నవించామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలంటూ సీఎంను కోరగా... ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సమస్యలన్నింటినీ పరిశీలించి, అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి తమకు హామీ ఇచ్చారని జాన్‌వెస్లీ తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తామని ప్రకటించారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇందులో అన్ స్కిల్డ్ వర్కర్ కు తప్ప మిగతావారికి బేసిక్ కరువుభత్యం కలుపుకుని ఇప్పటికే వస్తున్న జీతానికి పెరిగిన జీతానికి పెద్ద తేడా ఏమీలేదని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేతనాలు ఇంకా తగ్గే పరిస్థితి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ లేబర్ జీవో నెం11 ప్రకారం ఇప్పటికే రాష్ట్రంలో రూ.13,098ల నుండి రూ.23,683 వరకు వేతనం పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న జీవో నెం4తో పోలిస్తే కూడా కొన్ని కేటగిరీలో స్వల్పంగా పెరుగుదల, కొన్ని కేటగిరీలో ప్రస్తుతం పొందుతున్న వేతనం కంటే తగ్గుతుందని తెలిపారు. జీవో నెం4లో స్కిల్డ్ వర్కర్ కు రూ.19,572లు వేతనంగా ఉండగా ప్రభుత్వం ప్రకటించిన వేతనం రూ.18,500లు మాత్రమే ఉందనీ, గతంతో పోలిస్తే రూ.1,072లు తగ్గిందని తెలిపారు. సఫాయి కార్మికులకు ఇదే రకమైన అన్యాయం జరిగిందని కమిషనర్‌కు వివరించారు.గతంలో కనీస వేతనాల సలహా మండలి బోర్డు అన్ స్కిల్డ్ కార్మికుడికి కనీస వేతనం రూ.18,019లు, హైస్కిల్డ్ రూ.39,830లు. కరువుభత్యం ఒక్కొక్క పాయింట్ కి రూ.12లు సిఫార్సులు చేసిందని గుర్తు చేశారు. దీంతో 2021 జూన్ నెలలో అప్పటి ప్రభుత్వం 5 జీవోలను జారీ చేసిందని తెలిపారు. ఈ జీఓలను గెజిట్ చేసి అమలు చేయాలని హైకోర్టు తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. వాటిని నాటి నుండి నేటి వరకు గెజిట్ విడుదల చేయలేదని తెలిపారు. పెరిగిన ధరలు, 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్ట్రాయిడ్ నిర్వహించిన విధానం, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా శాస్త్రీయంగా వేతనాలను లెక్కిస్తే రూ.32వేలు పెంచాలనీ, కార్మికులు కార్మిక సంఘాలు కనీసం రూ.26,వేలు వేతనం ఉండాలని కోరుతున్నాయని తెలిపారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు 60 శాతం వేతనాలను పెంచిందని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో 30 శాతం మాత్రమే పెంచిందని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం పెంచిన వేతనాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను సవరించాలని డిమాండ్ చేశారు.

# పింఛన్ మొత్తాన్ని రూ.4016కు పెంచాలి

**గాంధీచౌక్: వాస్తవ తెలంగాణ** అర్హులైన కొత్త లబ్దిదారులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని, పింఛన్ మొత్తాన్ని రూ.2,016 నుంచి రూ.4,016కు పెంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, వెంటనే అమలు చేయాలని, ప్రస్తుతం ఇస్తున్న పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకుపైగా పెంచాలని డిమాండ్ చేశారు. పింఛన్ల వెరిఫికేషన్ పేరుతో అర్హులైన వారి పేర్లు తొలగిస్తే సహించబోమన్నారు. ఖమ్మం నగర ప్రజలపై అధిక ఇంటి పన్నుల భారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు తగ్గించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఒకేసారి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని పలు ప్రజా సమస్యలపై జిల్లా మంత్రి, కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక




ఎన్నికల హామీలు అమలు చేయాలని, ఖమ్మం నగర ప్రజలపై విధించిన ఇంటి పన్నులను తగ్గించాలని కోరుతూ సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. పార్టీ డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బుగ్గవీటి సరళ మాట్లాడారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైతే.. ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల పట్ల అహంకారంగా వ్యవహరిస్తూ సంక్షేమంపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఆ ప్రజలే ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపుతారని అన్నారు. 57 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీని విధానాల వల్ల సాధారణ ప్రజల జీవితం రోజురోజుకూ ఆర్థిక ఇబ్బందుల్లోకి చిక్కుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం నిరంతరం పెంచుతోందని విమర్శించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, నాయకులు ఎంఏ.జబ్బార్, ఎస్కే మీరా సాహెబ్, దొంగల తిరుపతిరావు, ఎస్. నవీన్‌రెడ్డి, బండారు రమేష్, ఎస్కే నాగుల మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేందర్, వజేనేపల్లి శ్రీనివాసరావు, పి.నాగసులోచన, మాజీ కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకట్రావు, యర్రాగోపీ, నాయకులు ప్రవీణ్, మధు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికో మహిళా సూపర్ బజార్

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** మహిళా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో కార్పొరేట్ తరహాలో మహిళా శక్తి సూపర్ బజార్లు నెలకొల్పుతామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో 8 వేల ఇందిరా గాంధీ స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీమార్ట్, బిగ్‌బజార్‌లకు పోటీగా ఉండేలా అద్భుతంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణాల్లో సూపర్ బజార్ల ఏర్పాటుకు తక్కువ ధరకు స్థలాలను లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. 'నాణ్యమైన వస్తువులు ప్రజలకు అందుబాటులోకి రావాలి. రైతుల ఉత్పత్తులకు మార్కెట్ దొరకాలి. మహిళా సంఘాలకు ఆదాయం రావాలన్నదే ఈ ఆలోచన వెనుక ఉన్న లక్ష్యం' అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళా శక్తి సూపర్ బజార్లలో వాటాదారుగా ఉంటుందనీ, రైతులు పండించే మంచి పంటలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, నిత్యావసర నరుకులు వీటి ద్వారా వినియోగదారులకు చేరేలా చూడాలన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని సీఎం స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్టు ప్రకటించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని మహిళా సంఘాలకు రూ.60,472 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు, వడ్డీ లేని రుణాలకు రూ.1,390 కోట్లను ప్రభుత్వం చెల్లించిందన్నారు. మండల స్థాయిలో రైస్ మిల్లులు, గోదాములు, లాజిస్టిక్ పార్కులు నిర్మించుకోవాలని సూచించారు. వాటికి అవసరమైన చోట 100 ఎకరాల వరకు భూములను కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ధాన్యం కొనుగోలు, నిల్వ, మిల్లింగ్ వ్యవస్థలో మహిళా సంఘాల పాత్ర పెరగాలని సీఎం అన్నారు. ఒకే రోజు, ఒకే సమయంలో 8 వేల భవనాలకు శంకుస్థాపన చేయడం దేశంలోనే సంచలన నిర్ణయమని అన్నారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు ఉండటం అంటే కేవలం సమావేశాల స్థలం ఇవ్వటం కాదనీ, వారి ఆర్థిక కార్యకలాపాలకు, శిక్షణకు, వ్యాపార ప్రణాళికలకు శాశ్వత వేదికను నిర్మించడమని చెప్పారు. **మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని అడ్డుకునేందుకు కుట్రలు** తమ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఈ పథకంలో సర్కార్ ఆర్టీసీకి రూ.10 వేల కోట్ల వరకు చెల్లించిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అవసరం లేదని కొందరు రెచ్చగొట్టారనీ, ఈ పథకాన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేశారని విమర్శించారు. మహిళల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గలేదనీ, ఆ కుట్రలను తిప్పికొట్టి ఉచిత ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.

**బస్సులకు యజమానులుగా మహిళలు**

మహిళలను బస్సులకు యజమానులుగా మార్చాలన్న ఆలోచనతో మహిళా సంఘాల ద్వారా 1,000 బస్సులు కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ప్రణాళికను అమలు చేసినట్టు చెప్పారు. అందులో భాగంగా జూన్ 5న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో 553 బస్సులను ప్రారంభించనున్నట్టు తెలిపారు.సోలార్ ఎనర్జీ అనగానే అదానీ, అంబానీ వంటి పెద్ద సంస్థలే గుర్తుకు వచ్చే పరిస్థితి రాష్ట్రంలో మారిపోనుందనీ, 1000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రిలయన్స్ వంటి సంస్థలు నిర్వహించే పెట్రోల్ బంకుల వ్యాపారంలోనూ సంఘాలను భాగస్వాములుగా చేస్తున్నామని సీఎం వెల్లడించారు. జిల్లా కేంద్రాల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్?లో పలు జిల్లాల సమాఖ్యలతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. నారాయణపేట మహిళా సమాఖ్య సభ్యులు పెట్రోల్ బంక్ ద్వారా తాము ఇప్పటివరకు దాదాపు 27 లక్షల సంపాదించామంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం వారిని ప్రత్యేకంగా అభినందించారు. మహిళా సంఘాలు చేపడుతున్న కొన్ని వ్యాపారాల్లో నెలకు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నాయని అన్నారు.ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బకాయి లేకుండా బ్యాంకులకు వందకు వంద శాతం రీపేమెంట్ చేసిన నిర్మల్ జిల్లా సమాఖ్య పరిధిలోని సంఘాలను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. మెయిన్ రోడ్డులో వారికి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే స్థలాన్ని కేటాయించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు సారెలా ఇందిరమ్మ చీరలు అందజేస్తోందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఇందిరమ్మ చీరలను త్వరలో పంపిణీ చేస్తామనీ, ఈసారి చిలుకపచ్చ రంగులో కొత్త డిజైన్ చీరలు ఇవ్వబోతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల నాలుగు కొత్త డిజైన్లను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

**మహిళా సాధికారితకు పెద్దపీట : ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారితకు పెద్దపీట వేస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో మహిళా సంఘాలకు సొంత కార్యాలయాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో తీవ్ర ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు. పంచాయతీ కార్యాలయాల్లోనో, సభ్యుల ఇండ్లల్లోనో, చివరకు స్థలం లేక చెట్ల కింద కూర్చొని సమావేశాలు నిర్వహించుకునే దుస్థితి ఉండేదన్నారు. ఈ పరిస్థితిని మారుస్తూ మహిళలకు గౌరవప్రదమైన రీతిలో శాశ్వత భవనాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 8 వేల మహిళా సమాఖ్య కార్యాలయాల నిర్మాణం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దనసరి అనసూయ సీతక్క, డి. శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణు గోపాల్, మహిళా కమిషన్ చైర్మెన్ గద్వాల్ విజయ లక్ష్మి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిశోర్, ఎంఎల్ ఏలు, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు, ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల పెంపును సవరించాలి



**వాస్తవ తెలంగాణ** హైదరాబాద్ కనీస వేతనాల పెంపు శాస్త్రీయ పద్ధతిలో జరగలేదనీ, వెంటనే ఈ విషయంపై పున: సమీక్ష?ంచి సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ డిమాండ్ చేసింది. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డితో సీపీఐ ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. అందులో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, ఈటి నరసింహ, బాగం హేమంతరావు, కలవేణ శంకర్, ఎం. బాలనరసింహ, వీ.ఎస్.బోస్ పాల్గొన్నారు. సీఎం భేటీలో చర్చకు వచ్చిన అంశాలను కూనంనేని సాంబశివ రావు మీడియాకు వివరించారు. కార్మికులకు కనీస వేతనాల పెంపును స్వాగతిస్తున్నామన్నారు. అయితే, "కనీస వేతనాల కమిటి'' సిఫారసులను పరిగణనలోనికి తీసుకోకుండా వేతనాలు పెంచడాన్ని తప్పుబట్టారు. వేతనాల పెంపులో ప్రస్తుతం ఇస్తున్న వేతనాల కంటే కొత్త వేతనాలు తక్కువగా ఉన్నాయని ఎత్తిచూపారు. వాటిని పున:సమీక్ష?ంచి సవరించాలని సీఎంను కోరామని చెప్పారు. సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కూడా వేతనాలు పెంచాలని సీఎంను కోరామన్నారు. రబీకి సంబంధించి రైతు భరోసాను పూర్తిస్థాయిలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్క జొన్న కొనుగోలు చేయడాన్ని అభినందిస్తున్నామనీ, అయితే, మొక్కొజన్న డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకతీతంగా పేదలకు అందేందుకు గ్రామసభలలో అర్హులను గుర్తించి, ఆ గ్రామానికి కేటాయించిన ఇండ్లకు లబ్ధిదారులను లాటరీ ద్వారా గుర్తించాలని సూచించామన్నారు.

భూదాన భూములలో ప్రభుత్వ స్థలాలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్ల పట్టాలివ్వాలనీ, గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న 20వేల మంది గుడిసెలు వేసుకున్న పేదలకు కోర్టు కేసులు పరిష్కరించి ఇండ్ల పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఫీజు రీఎంబర్స్‌మెంటును కొనసాగించి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని విన్నవించారు.

# కాంగ్రెస్ పార్టీ నమ్మకానికి కృతజ్ఞతలు

## మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా చంద్రయ్య
## కార్యకర్తల ఆశయాల కోసం పనిచేస్తా



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమితులైన కావాలి చంద్రయ్య (చెన్నయ్య) పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించడం గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ, ఎస్సీ సమాజ హక్కుల పరిరక్షణ, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం సాధన కోసం నిబద్ధతతో పనిచేస్తానని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని సేవా భావంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన ఏఐసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ , తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ , టీపీసీసీ ఎస్సీ సెల్ నాయకుడు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అండగా నిలిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని చంద్రయ్య పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ ఎస్సీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని వెల్లడించారు.

# ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి

## కుత్బుల్లాపూర్‌లో సర్వపక్ష సమావేశం -- సమన్వయంతో పనిచేయాలని జోనల్ కమిషనర్ సూచన
## అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదుకు ప్రత్యేక చర్యలు : కాంగ్రెస్ నేతలు



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** రాబోయే ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, బూత్ స్థాయి ప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ సూచించారు. మంగళవారం నిర్వహించిన సర్వపక్ష సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. ఓటర్ల జాబితాలో కొత్త పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, సవరణల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. బూత్ స్థాయి అధికార ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరిస్తే సవరణ ప్రక్రియ మరింత వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తవుతుందని జోనల్ కమిషనర్ తెలిపారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ జాకీర్, బేక్ శీను, బైరి ప్రశాంత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్త బొగ్గు బ్లాకులు సాధిస్తేనే సింగరేణికి మనుగడ

## కోల్ బెల్ట్ సమస్యలపై ప్రతి 15 రోజులకోసారి సమీక్ష
## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
## మంత్రులు, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలతో ఉన్నత స్థాయి భేటీ



హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ** కొత్త బొగ్గు బ్లాకులు సాధిస్తేనే సింగరేణి మనుగడ సాధ్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలంలో సింగరేణి కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలతో ఆయన సమీక్ష? నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ నాణ్యమైన బొగ్గును మార్కెట్లో విక్రయించే దిశగా ప్రయత్నాలు చేయాలని యాజమాన్యానికి సూచించారు. ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించగలిగే కొత్త బ్లాకులను సింగరేణి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు తగ్గట్టుగా సింగరేణి ప్రణాళికలు రూపొందుకుని ముందుకు సాగాలని సూచించారు. పదేండ్లపాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం సింగరేణికి కొత్త బ్లాకులు సాధించడంలో విఫలమైందన్నారు. ఈ సందర్భంగా సింగరేణి ప్రాంతంలో ఉన్న సమస్యలను శాసన సభ్యులు భట్టి దృష్టికి తీసుకొచ్చారు. సింగరేణి అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు చేస్తున్న విజ్ఞప్తులను, సూచనలను పరిగణలోకి తీసుకోవాలని ఆయన యాజమాన్యానికి సూచించారు. ఇకపై ప్రతీ 15 రోజులకోసారి కోల్ బెల్ట్ శాసన సభ్యులు సమర్పించే విజ్ఞాపనలు, వాటిపై తీసుకున్న చర్యలపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఎన్నికల సమయంలో సింగరేణి ప్రాంత కార్మికులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఎంపీ బలరామ్ నాయక్, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్, విజయ రమణారావు, పాయం వెంకటేశ్వర్లు, గండ్ర సత్యనారాయణ, మట్టా రాగమయి, కోరం కనకయ్య, మాలోతు రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు, కోవా లక్ష్మి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పొట్రు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల--వేములవాడ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా కూన శ్రీశైలం గౌడ్ ఓట్ల తొలగింపుపై అప్రమత్తంగా ఉండాలి..






**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. సిరిసిల్ల డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ కమిటీలు, మండల కమిటీలను సమర్థవంతంగా పునర్వ్యవస్థీకరించి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యకర్తల సమన్వయంతో పార్టీకి బలమైన నిర్మాణాన్ని కల్పించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగింపుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, నకిలీ ఓట్ల తొలగింపులో బూత్ స్థాయి కార్యకర్తలు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువతి, యువకులు తప్పనిసరిగా ఓటరు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలకమని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఇంటింటికీ చేర్చి కాంగ్రెస్ పార్టీకి ప్రజాభిమానాన్ని మరింత పెంచేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కె.కె. మహేందర్ రెడ్డి, కోఆర్డినేటర్లు బొమ్మ శ్రీరాం, ఖాజా ఫక్రుద్దీన్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# నాలాల అభివృద్ధితో ముంపు తీవ్రత తగ్గింపు, శరవేగంగా నియోజకవర్గ అభివృద్ధి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...







**వాస్తవ తెలంగాణ** మంగళవారం 131-కుత్బుల్లాపూర్ డివిజన్ సూర్య నగర్, రామిరెడ్డి నగర్ లలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పర్యటించి రామ్ రెడ్డి నగర్ నాలా బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్టార్మ్ వాటర్ సమస్య, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనుల సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల లో కోట్లాది రూపాయల నిధులతో కాలనీల గుండా వెళుతున్న మురుగు కాలువకు దాదాపు అన్ని ప్రాంతాలలో ఇప్పటికే రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టామని, అదేవిధంగా వర్షాకాలంలో కాలనీలలోని ఇళ్లలోకి నీరు చేరకుండా బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టామని అన్నారు.రామ్ రెడ్డి నగర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని అతి త్వరలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి తరగతిన పూర్తి చేస్తామని, తద్వారా ఇళ్లలోకి వరద నీరు చేరకుండా ఉంటుందన్నారు. బ్రిడ్జి నాలా పనులతో పాటు సూర్య నగర్ లో అంతర్గత సిసి రోడ్లు స్టాం వాటర్ పనులను త్వరగతిన చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు స్థానిక హనుమాన్ దేవాలయం, శ్రీ శక్తిగణపతి దేవాలయంలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ రవి, ఎలక్ట్రికల్ ఏఈ రవీందర్ రెడ్డి, జిహెచ్ఎంసి ఏఈ అభిలాష్, రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదవ రెడ్డి, కార్యవర్గ సభ్యులు హీరాలాల్ బాటి, చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ గౌడ్, సురేష్ కుమార్, రాజన్న, సూర్య నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వి. సురేష్, ఉపాధ్యక్షులు రమణయ్య, కుత్బుల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు యాదగిరి బాపూ, వనం శ్రీనివాస్, బొంబాయి శ్రీను, రాకేష్ జలిగం, ఎండి.నజీరుద్దీన్, రమణారెడ్డి, ఆంజనేయులు, అజయ్, వెంకటేష్, సుధాకర్ రెడ్డి, శ్రీనాథ్, జయం చారి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లి లలిత విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి బీసీ జేఏసీ చైర్మన్ సిద్ది రమేష్ యాదవ్



**చెన్నూర్, మే 26. (వాస్తవ తెలంగాణ న్యూస్)** : తెలంగాణ సామాజిక ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజాగాయని, ఉద్యమకారిణి బెల్లి లలిత వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో పలువురు నాయకులు ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సిద్ధి రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. బెల్లి లలిత తెలంగాణ సమాజ చైతన్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గుట్కా నిషేధం, సారా నిషేధం, నల్గొండ ఫ్లోరైడ్ సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో బెల్లి లలిత కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం గ్రామ గ్రామాన తిరిగి పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచిన గొప్ప గాన కోకిలగా ఆమె గుర్తింపు పొందారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆమె చేసిన త్యాగాలు, పోరాటాలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. బెల్లి లలిత జీవితం నేటి యువతకు ఆదర్శమని, ఆమె పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిద్ధి రమేష్ యాదవ్ అన్నారు. అందుకే బెల్లి లలిత జీవిత చరిత్రను రాష్ట్ర పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక చైతన్యం, మహిళా సాధికారత, ప్రజా ఉద్యమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆమె జీవితం ఎంతో ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. అలాగే హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద బెల్లి లలిత విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల సరసన బెల్లి లలితకు కూడా సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక భువనగిరి జిల్లాకు బెల్లి లలిత పేరును పెట్టాలని కూడా బీసీ జేఏసీ డిమాండ్ చేసింది. తెలంగాణ సామాజిక, సాంస్కృతిక ఉద్యమాల్లో విశేష కృషి చేసిన ఆమె పేరును జిల్లా స్థాయిలో చిరస్థాయిగా నిలిపేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం బెల్లి లలిత వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆమె సేవలను గుర్తు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తే యువతలో సామాజిక బాధ్యత పెరుగుతుందని తెలిపారు. బెల్లి లలిత కేవలం గాయని మాత్రమే కాదని, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఉద్యమ యోధురాలని సభలో పలువురు వక్తలు కొనియాడారు. తెలంగాణ సమాజం ఆమె సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ప్రభుత్వం వెంటనే ఆమెకు తగిన గౌరవం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మోతె తిరుపతి, ప్రజా సంఘాల నాయకులు పర్స శ్రీనివాస్, పుప్పాల ప్రవీణ్, చాకినారపు మల్లేష్, సట్లపల్లి శ్రీధర్, గోమాస మురళీ కృష్ణ, అడ్డూరి సమ్మయ్య, మామిడాల పోచన్న, వీరబోయిన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ముఖ్య కార్యకర్తల సమావేశం....



**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్** కంటోన్మెంట్ వార్డ్ -7లోని బి ఆర్ స్ పార్టీ బూత్ లెవెల్ ముఖ్య కార్యకర్తల సమావేశం లాల్ బజార్ లోని శ్రీ మహంకాళి దేవాలయం సమీపంలోని బి ఆర్ స్ పార్టీ కార్యాలయం లో మాజీ బోర్డు సభ్యులు శ్రీ ప్యారసాని శ్యామ్ కుమార్ గారు మరియు శ్రీమతి భాగ్యశ్రీ శ్యామ్ కుమార్ గారుల ఆధ్వర్యంలో మంగళ వారం జరిగింది... కంటోన్మెంట్ బి ఆర్ స్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి శ్రీ మన్నే క్రిశాంక్ గారులి ముఖ్య అతిథిగా హాజరయ్యారు... ఈ సందర్భంగా మాట్లాడారు పార్టీ సభ్యత్వ నమోదు లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.. ముఖ్యంగా యూత్.. సీనియర్ సిటిజన్స్ సమన్వయ తో సభ్యత్వ నమోదు చేయాలనీ చెప్పారు.. దీంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ ప్రోగ్రాం పట్ల జాగ్రత్త గా ఉండాలని సూచించారు.. త్వరలోనే కంటోన్మెంట్ నియోజకవర్గం ఉంటుందని చెప్పారు.. ముఖ్య అతిథిగా బి ఆర్ స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీర్ గారు హాజరై సర్ ప్రోగ్రాం గురించి వివరిస్తారని చెప్పారు.. ఏడవ వార్డ్ నుంచి భారీ ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు..ముఖ్య కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ (వాస్తవ తెలంగాణ న్యూస్)** ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా 120 పిర్యాదులు స్వీకరించారు.అందులో భూ భారతి 38, పెన్షన్ 19, ఇందిరమ్మ ఇండ్లు కోసం 17, ఇతర 46 మొత్తం 120 పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజావాణి శాశ్వతంగా దరఖాస్తులను పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పిర్యాదు దారులకు 13 కౌంటర్లు ఏర్పాటు చేసి శాఖల వారిగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,డిఆర్డిఓ శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు..

# బౌరంపేట పోస్టాఫీసులో ప్రజా అవగాహన కార్యక్రమం

### డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో సేవింగ్స్, బీమా, పెన్షన్ పథకాలపై అవగాహన







**దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట పోస్టాఫీసులో డీసీడీపీ (డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీవో నార్త్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ సంపత్ రెడ్డి, సికింద్రాబాద్ సబ్ డివిజన్ అధికారులు, బౌరంపేట పోస్టుమాస్టర్ బైండ్ల ఎల్లేష్‌తో పాటు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బౌరంపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పోస్టాఫీసుల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవింగ్స్ అకౌంట్లు, బీమా పథకాలు, పెన్షన్ సేవలు, తపాలా సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లించి ప్రమాద బీమా పొందవచ్చని, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద రూ.440తో జీవిత బీమా సదుపాయం కల్పిస్తున్నారని వివరించారు. సాధారణ ప్రజల నుంచి అన్ని వర్గాల వారు పోస్టాఫీసుల ద్వారా తక్కువ ప్రీమియంతో బీమా సేవలను పొందవచ్చన్నారు. అలాగే సుకన్య సమృద్ధి యోజన ద్వారా బాలికల భవిష్యత్తు కోసం పొదుపు చేయడం ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. చిన్న మొత్తాలతో ప్రారంభించిన పొదుపులు భవిష్యత్తులో బాలికల విద్య, వివాహ అవసరాలకు తోడ్పడతాయని తెలిపారు. కుటుంబ భద్రత, భవిష్యత్తు ఆర్థిక రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పోస్టాఫీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ భవిష్యత్తును భద్రపరచుకోవాలని పిలుపునిచ్చారు.

# గణితశాస్త్రంలో కస్ప శ్రీలతకు పీహెచ్.డీ



**పటాన్ చెరు . (వాస్తవ తెలంగాణ న్యూస్)** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కస్ప శ్రీలత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'నానోద్రవాలు, హైబ్రిడ్ నానోద్రవాలు అయస్కాంత-ద్రవగతి ప్రవాహ విశ్లేషణ' చేసి, ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి షేరి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ డాక్టరల్ పరిశోధన, శక్తి వ్యవస్థలు, ఎలక్ట్రానిక్స్ శీతలీకరణ, పర్యావరణ నమూనా వంటి అధునాతన సాంకేతిక అనువర్తనాలలో ఉష్ణ, ద్రవ్యరాశి బదిలీ సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు.ఈ అధ్యయనం, నానోద్రవాలు, హైబ్రిడ్ నానోద్రవాలతో కూడిన సంక్లిష్ట నాన్-లీనియర్ ప్రవాహ వ్యవస్థలను విశ్లేషించడానికి గాలెర్కిన్ ఫైనైట్ ఎలిమెంట్ పద్ధతిని, మ్యాట్ లాబ్-ఆధారిత సిమ్యులేషన్లను ఉపయోగించిందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు ఉష్ణ-ద్రవ వ్యవస్థలు, గతిశాస్త్ర పరిశోధనల పురోగతికి గణనీయంగా దోహదపడతాయని వివరించారు.డాక్టర్ శ్రీలత సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్‌టీఈ చట్టం కచ్చితంగా అమలు చేయాలి

**పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలని యూఎస్ఎఫ్ఐ డిమాండ్**

**ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్లు ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** రాష్ట్రంలో రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్‌టీఈ) చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి, పేద, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత నిర్బంధ విద్య అందించాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఆర్‌టీఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం ఉచిత సీట్లను ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు కేటాయించి, వాటి పూర్తి వివరాలను బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ విద్యాసంస్థల ముందు ఫీజుల వివరాలతో కూడిన నోటీస్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, విద్యార్థులు, తల్లిదండ్రులకు పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలని సూచించారు. టీచర్--స్టూడెంట్ నిష్పత్తికి సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనుమతులు లేకుండా కొనసాగుతున్న విద్యాసంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేస్తున్న యాజమాన్యాలపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు.

# కేబుల్ టీవీ సమస్యలు పరిష్కరించండి

## - ఐ పి ఆర్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన జాక్



**హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ టీవీ చానల్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ జేఏసీ ప్రతినిధులు ఐడపీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా కేబుల్ టీవీ ఛానల్ నిర్వాహకులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సాంకేతిక ఇబ్బందులు, అలాగే ప్రభుత్వ విధానాలకు సంబంధించిన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, అర్హత ఉన్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రభుత్వం విడుదల చేసే ప్రకటనలు ప్రధానంగా పెద్ద మీడియా సంస్థలకు మాత్రమే పరిమితం కాకుండా, కేబుల్ టీవీ ఛానళ్లకు కూడా సమానంగా కేటాయించాలని కోరారు. గ్రామీణ మరియు స్థానిక స్థాయిలో ప్రజలకు చేరువగా ఉండే కేబుల్ ఛానళ్లకు ప్రోత్సాహం అందించడం ద్వారా సమాచార విస్తరణ మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.కేబుల్ టీవీ రంగాన్ని పరిరక్షిస్తూ, స్థానిక మీడియాకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ సహకారం అందించాలని జేఏసీ ప్రతినిధులు కమిషనర్‌ను అభ్యర్థించారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్, సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.జే ఏ సి సమన్వయకర్త బి నరసింహ చారి,రామకృష్ణ డాక్టర్ మహ్మద్ యాసిఫ్ పాషా, పొదిల వెంకట్, కే కోటేశ్వర రావు, మహేష్ కుమార్ ఉపాధ్యాయ, భరత్,కిరణ్,కిషోర్,బాలు, రవి, బ్రహ్మం,శ్రీనివాస్,బసవరాజు, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**గుమ్మడిదల , వాస్తవ తెలంగాణ న్యూస్** నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం, దోమడుగు, వీరన్న గూడెం, బొంతపల్లి, గుమ్మడిదలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు స్థానిక పాలకవర్గం సభ్యులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ప్రతి వార్డులో మౌలిక వసతులతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వివిధ పరిశ్రమల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల భూసేకరణ వారం రోజుల్లో పూర్తి చేయాలి.. అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం



**నాగర్‌కర్నూల్ , వాస్తవ తెలంగాణ** నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వటేం 8వ ప్యాకేజ్ హౌస్ గెస్ట్ హౌస్‌లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల (కేఎల్ఐ), డిండి, ఉమామహేశ్వరం బాలెన్సింగ్ రిజర్వాయర్, అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్, మార్కండేయ రిజర్వాయర్, కర్ణేతాండ్ర బాలెన్సింగ్ రిజర్వాయర్‌తో పాటు పలు సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్ష జరిగింది.కాలువల నిర్మాణం, రిజర్వాయర్ల అనుబంధ పనులు, పంప్‌హౌస్‌ల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు వంటి అంశాలపై చర్చించారు. అలాగే భూసేకరణలో పెండింగ్ కేసులు, రైతులకు చెల్లించాల్సిన పరిహారం విషయాలను కూడా పరిశీలించారు.ప్రాజెక్టుల పనులు ఆలస్యం కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.భూ సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, పరిహారం చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయినట్లు అధికారులు వివరించగా, సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు.నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలు ప్రధానంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతాలుగా ఉండటంతో, సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే వేల ఎకరాలకు నీరందే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు ముఖ్యమంత్రి దృష్టికి ప్రధాన సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ అమరేందర్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్టుదలతో ముందుకు సాగితే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించగలరు : టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి





**సంగారెడ్డి వాస్తవ తెలంగాణన్యూస్** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట : దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య.పట్టుదలతో ముందుకుసాగితే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించగలుగుతారన్నారు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ,తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యలు దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు, స్కూటీలు, బ్యాటరీ వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 30 మందికి స్కూటీలు, 15 మంది లబ్ధిదారులకు బ్యాటరీ వీల్ చైర్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దివ్యాంగులు స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులు కూడా ప్రభుత్వ సేవలు సులభంగా పొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పట్టుదల, మనోధైర్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. దివ్యాంగులు సవ్యాంగులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రత్యేకతను చాటు కుంటున్నారని కొనియాడారు. లక్ష్య సాధనకు కృషి, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని చెప్పారు. దివ్యాంగులు తమలో ఉన్న ప్రతిభను వెలికితీసుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తాను స్టాఫ్ నర్స్‌గా పనిచేసిన రోజుల్లో లెప్రసీ వార్డులో సేవలు అందించిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, చేసే పనిలో సేవాభావం, నిబద్ధత ఉంటేనే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంతరావు, షఫీ, నర్సింలు, రాయకోటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి : కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**జిన్నారం వాస్తవ తెలంగాణ న్యూస్** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని అందూర్ గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి జాతర భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ జాతరలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసం, ఆధ్యాత్మికతకు మల్లన్న జాతర నిదర్శనమని తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ లోని ఈద్గా వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ ఫ్లోరింగ్ పనులను స్థానిక ముస్లిం సోదరులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ముస్లిం సోదరులు కార్పొరేటర్ ను శాలువతో సత్కరించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ ఈద్గా ఒకేసారి వేల సంఖ్యలో ప్రజలను ఏకం చేస్తుందని ఇది కుల, మత ఆర్థిక వ్యత్యాసాలు లేకుండా అందరూ భుజం భుజం కలిపి ప్రార్థించేలా చేస్తూ.. సామాజిక సమానత్వాన్ని చాటే ఒక పవిత్రమైన ప్రదేశమని అందులో భాగంగా ఈద్గా కు మెరుగైన వసతులు కల్పించాలని ప్రత్యేక చొరవ తీసుకొని ఎమ్మెల్యే సహకారంతో అధికారులతో చర్చించి సీసీ ఫ్లోరింగ్ వేయించినట్లు తెలిపారు.అలాగే సీసీ రోడ్డు, ఈద్గా సుందరీకరణకు మరియు పలు అభివృద్ధి పనుల కోసం నూతనంగా బాధ్యతలు చేపట్టిన జోనల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాకేర్, షకీల్, అజామ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపి నగర్ అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ రమేష్, ముంతాజ్ బేగం, ఇజాజ్, ముక్రమ్, అఫు, సల్మాన్, తాహెర్, షైబాజ్, జావీద్, దావుద్, సుధాకర్, రవీందర్, మహేష్, సందీప్, కృష్ణ, చారీ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ రాయ రావు చెరువులో ఒక వ్యక్తి గల్లంతు



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణన్యూస్** విహారయాత్ర కోసం వచ్చి నరసాపూర్ రాయ రావు చెరువులో 18 సంవత్సరాల వ్యక్తి గల్లంతు. హైదరాబాద్ మణికొండ కు చెందిన అరవ కమల్ అనే వ్యక్తి తన బంధువులైన బీరంగూడ కు చెందిన వాళ్ల దగ్గరికి వచ్చి అక్కడి నుండి తమ బంధువులు మరియు స్నేహితులతో మొత్తం 8 మంది నలుగురు బాలికలు నలుగురు యువకులు బజాజ్ ప్యాగో ఆటోలో కలిసి నరసాపూర్ రాయ రావు చెరువు వచ్చారు. సరదాగా నీళ్లలో అందరూ కలిసి బాలు తీసుకొని ఆడుకునేటప్పుడు కమల అనే వ్యక్తి కాళ్లు జారి నీళ్లలో పడిపోగా, ఉన్న స్నేహితులు అన్నదమ్ములు రక్షించడానికి వెళ్లే సమయంలో అతను నీళ్లలో మునిగిపోయాడు.అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వచ్చి మృతదేహాన్ని వెలికి తీసి నరసాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

# తులసి నగర్ కాలనీలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు గత కొంత కాలంగా నిలిపివేయడంతో సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా తులసి నగర్ కాలనీలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ సమస్యను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తులసి నగర్ కాలనీలో నిర్మిస్తున్న నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు పైపులు సరిపోక చివరిలో కొంతమేర తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని అన్నారు. సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నిర్మాణ పనులు పునఃప్రారంభించి త్వరలో పూర్తిచేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ రావు, ఉత్తమ్ రెడ్డి, కృష్ణ గౌడ్, రఘునాథ్ గౌడ్, రాజా శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు



**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. 3వ వార్డులో వార్డు కౌన్సిలర్ అభి శెట్టి రాజశేఖర్ ఆధ్వర్యంలో నూతన బోరుబావి ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ హాజరై పనులను ప్రారంభించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా అందేలా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా, వార్డు కౌన్సిలర్లు సోనీ, వరలక్ష్మి, రమేష్, నాయకులు శేఖర్ రెడ్డి, హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, సత్యనారాయణ, మంగయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నీరులేని.. కొల్లేరు!

పచ్చని ప్రకృతికి, కళకళలాడే విదేశీ విహంగాలకు, వేలాది రకాల మత్స్య సంపదకు ఆవాసమైన ఆసియా ఖండపు అతిపెద్ద సహజసిద్ధ తీపి నీటి సరస్సు 'కొల్లేరు' ఎడారిని తలపిస్తోంది. తీవ్ర అస్తిత్వ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. వేసవి తీవ్రతకు తోడు ప్రతియేటా పూడిక పేరుకుపోవటంతో సరస్సు పరీవాహక ప్రాంతాల్లో చుక్క నీరు కనిపించటంలేదు. నెర్రెలబారిన నేల పై చేపలు దొరక్క పోవటంతో సైబీరియన్ పక్షులు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటున్నాయి. కొల్లేరు సరస్సు గర్భం ప్రస్తుతం పూర్తిగా ఎండిపోయి, నెర్రెలు బారిన భూములతో దర్శనమిస్తోంది.





### వలస పక్షులకు గడ్డుకాలం

ఒకప్పుడు సైబీరియా, రష్యా వంటి సుదూర దేశాల నుంచి ఏటా వేలాది మైళ్లు ప్రయాణించి వచ్చే వలస పక్షులకు ఆశ్రయమిచ్చిన ఈ చిత్తడి నేలలు, ఇప్పుడు పక్షుల మనుగడకే ముప్పుగా మారాయి. సరస్సులో నీటి విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోవడంతో పాటు, పక్షులకు ప్రధాన ఆహారమైన చేపల జాతులు అంతరించి పోతున్నాయి. ఫలితంగా, ఇక్కడికి వచ్చే విదేశీ పక్షుల సంఖ్య ఏటికేటికీ పడిపోతోందనే వాదన్ సైతం బలంగా వినిపిస్తుంది . మండవల్లి మండల పరిధి లోని పెద్దయడగాడి వంటి ప్రధాన ప్రాంతాల తో పాటు ఆటపాక పక్షుల కేంద్రంలో నో ఇదే దుస్థితి ఎర్పడటం ఆందోళన కలిగిస్తుంది.

## బీడుగా మారిన సజీవ సరస్సు


| విదేశీ పక్షులకు దొరకని ఆహారం | వచ్చిన పక్షులు రిటర్న్ జర్నీ | జలాల తరలింపుతో అడుగంటిన నీటిమట్టం |
|---|---|---|

**పశువులు తాగేందుకు కూడా నీరు లభించని దుస్థితి**

**పర్యావరణ సంపదను కాపాడాలని స్థానికుల డిమాండ్**


### వ్యర్థాలతో నీరు కలుషితం

వర్షాలు , వరదల సమయంలో పెద్దఎత్తున సమీప పట్టణాలు, నగరాల నుంచి వస్తున్న మురుగునీరు ,పారిశ్రామిక వ్యర్థాలు. ఎలాంటి శుద్ధి ప్రక్రియ లేకుండానే ఈ కలుషిత జలాలు నేరుగా కొల్లేరు సరస్సులోకి ప్రవహిస్తున్నాయి. దీనికి తోడు సరస్సు పరిధిలో వెలిసిన అనధికార రొయ్యల, చేపల చెరువుల్లో విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు, పురుగుమందులు, కృత్రిమ మందుల వల్ల మిగిలి ఉన్న కొద్దిపాటి జలాలు కూడా పూర్తిగా విషతుల్యంగా మారుతున్నాయి. ఈ విషపూరిత నీటి ప్రభావంతో సరస్సులోని స్థానిక చేపల జీవవైవిధ్యం పూర్తిగా కనుమరుగవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పూడిక తీయకపోవడంతో... ఎక్కడ చూసినా మట్టి మేటలే

వరద ప్రవాహానికి వీలుగా కాలువలు పునరుద్ధరించ్కపోవటం తో మట్టిమేట వేసి నిరు నిలబడటంలేదని ఇది తమ జీవిన విధానం పై దెబ్బతీస్తుందని కొల్లేరు ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కొల్లేరు పరిరక్షణ కోసం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) గతంలో పలుమార్లు కఠినమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటి అమలు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. నిబంధనలను తుంగలో తొక్కి రాజకీయ, ఆర్థిక బలంతో అక్రమార్కులు సరస్సు భూములను ఆక్రమించి ఆక్యు కల్చర్ చెరువులుగా మార్చేస్తున్నారు.



### నీరు కూడా దోపిడీనే..

వేసవి కాలంలో లభించే కొద్దిపాటి సహజ జలాలను సైతం ఈ ప్రైవేట్ చెరువులకే మళ్లించడంతో సరస్సు సహజ నీటిమట్టం పూర్తిగా పడిపోయింది. ఈ విధమైన దోపిడీ వల్ల కొల్లేరు ఉనికికే ముప్పు వాటిల్లుతోంది.కొల్లేరు కాలుష్యం కేవలం పర్యావరణానికే పరిమితం కాకుండా, సరస్సు చుట్టుపక్కల నివసించే పదుల సంఖ్యలోని గ్రామాల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఈ కలుషిత జలాలను వాడటం వల్ల స్ానికులు చర్మ వ్యాధులు, శ్వాసకోస సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. పశువులు తాగేందుకు కూడా నీరు లభించని దుస్థితి నెలకొంది.

### ఇప్పటికైనా కళ్లు తెరవమంటున్న పర్యావరణ వేత్తలు

ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, అక్రమ ఆక్రమణలను తొలగించి, సరస్సులోకి మురుగునీరు చేరకుండా కట్టడి చేయాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. సరస్సులో ఏడాది పొడవునా కనీస నీటి నిల్వ ఉండేలా శాస్త్రీయంగా రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టాలని, తద్వారా ఈ అంతర్జాతీయ పర్యావరణ సంపదను కాపాడుకోవాలని స్థానికులు కోరుతున్నారు.







# రుక్కు..రుబాబు!

- దేవకన్యలా మెరిసిపోతున్న భామ
- ఉల్లిపొర చీరలో రాయల్ లుక్

కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ తన క్యూట్ లుక్స్, యాక్టింగ్‌తో కుర్రకారు మనసు దోచుకుంటోంది. 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ భామ, కేవలం సినిమాలతోనే కాదు.. తన లేటెస్ట్ ఫ్యాషన్ స్టైల్‌తోనూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా ఆమె ట్రెడిషనల్ అండ్ మోడ్రన్ ఎథ్నిక్ అవుట్‌ఫిట్స్‌లో మెరిసిపోయిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో ఆమె రాయల్ లుక్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఇటీవల జరిగిన ఓ అవార్డ్స్ ఫంక్షన్‌లో రుక్మిణీ షాంపేన్-గోల్డ్ కలర్ నెట్ శారీలో తళుక్కుమంది. ఆ చీరపై చేసిన సీక్విన్స్, ముత్యాల వర్క్ అందరినీ ఆకట్టుకుంది. ఇక దానికి మ్యాచింగ్ బ్లౌజ్, సింపుల్ ఇయర్ రింగ్స్ పెట్టుకుని, జుట్టును చక్కగా వెనక్కి ముడివేసి దేవకన్యలా మెరిసిపోయింది. ఇక ఈ ట్రెడిషనల్ లుక్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మరో లేటెస్ట్ ఫొటోషూట్‌లో రుక్మిణి వసంత్ హెవీ ఎంబ్రాయిడరీ ఉన్న స్ట్రాప్‌లెస్ లెహంగాలో అదరగొట్టింది. మెడలో సింపుల్ డైమండ్ నెక్లెస్, చేతులకు మెరిసే నెట్ స్లీవ్స్‌తో ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్ల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇక ఆమె ముఖంలోని ఆ చిరునవ్వు, కాన్ఫిడెన్స్ ఈ ఫొటోషూట్‌కే హైలైట్‌గా నిలిచాయి.




# సమంత.. డిష్యూం డిష్యూం

- యాక్షన్ మోడ్‌లో హల్‌చల్
- మా ఇంటి బంగారం మూవీ ట్రైలర్ అదర్స్

సమంత ప్రధాన పాత్రలో నటిస్తూ తన సొంత బ్యానర్ ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం మా ఇంటి బంగారం. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ ఈ రోజు విడుదల చేశారు. ఓ బేబీ వంటి సూపర్ హిట్ తర్వాత సమంత, దర్శకురాలు నందినీ రెడ్డి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు భారీగా ఉన్నాయి. విడుదలైన నిమిషాల్లోనే వైరల్‌గా మారిన ఈ ట్రైలర్ ఒక సరికొత్త ట్విస్ట్‌తో కూడిన మాస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కంటెంట్ తో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ట్రైలర్ వివరాల్లోకి వెళితే.. ఒక పెద్ద ఉమ్మడి కుటుంబంలోకి పద్ధతిగా, అమాయకంగా అడుగుపెట్టిన ఒక పెద్దింటి కోడలి పాత్రలో సమంత పరిచయమవుతుంది. ఇంట్లో అందరినీ సంతుష్టులను చేస్తూ.. ఎంతో సాఫ్ట్ గా మాట్లాడే ఈ బంగారం వెనుక ఎవరికీ తెలియని ఒక పవర్‌ఫుల్ అండర్‌వరల్డ్ మాస్ యాక్షన్ క్వీన్, చిదక్కొట్టే గతముందనే విషయం ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. తన గత జీవితాన్ని అత్తమామలకు తెలియకుండా దాచిపెట్టి సాధారణ గృహిణిగా బతకాలని పాపం బంగారం చాలా ప్రయత్నిస్తుంది. కానీ ఫ్యాక్షన్ గొడవల్లో ఇరుక్కున్న ఆ కుటుంబానికి కొన్ని దుష్టశక్తుల వల్ల ప్రమాదం పొంచి ఉన్నప్పుడు ఈ బంగారం అసలు స్వరూపం బయటపడుతుంది. ఇంటి పనులే కాదు.. అవసరమైతే రక్తపాతం సృష్టించి వయొలెంట్‌గా రెస్పాండ్ అవ్వడంలో ఈ బంగారం రూటే వేరని సమంత యాక్షన్ మోడ్ నిరూపిస్తోంది. నా ప్రాణం అడ్డుపెట్టైనా.. నా ఫ్యామిలీకి ఏమీ కాకుండా చూసుకుంటా అంటూనే శత్రువుల ప్రాణాలు తీసే సీన్స్ మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి. తుపాకులు పేల్చడంలో, కత్తిని గురిచూసి విసరడంలో, దొరికిన వస్తువును దొరికినట్టు అందుకుని గూండాలను చితకబాదడంలో సమంత చూపించిన రౌద్రరూపం వేరే లెవెల్‌లో ఉంది. ఇంతకీ ఈ బంగారం ఆ ఇంటిని కాపాడటానికి వచ్చిన ఏ స్పెషల్ ఆఫీసరో లేదా తన వెనుక ఏ పెద్ద గ్యాంగ్ ఉందో తెలియాలంటే సినిమా చూడాల్సిందే.





# భరత నాట్యమా.. బుదర నాట్యమా!

## అనన్యపై నెటిజన్ల ఫైర్

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ సరసన 'లైగర్' సినిమాతో టాలీవుడ్ ఆడియన్స్‌కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే. తాజాగా ఆమె నటించిన ప్యూర్ కాలేజీ లవ్ స్టోరీ 'చాంద్ మేరా దిల్' థియేటర్లలోకి వచ్చింది. గతేడాది 'కిల్' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన యంగ్ హీరో లక్ష్య లాల్వాని ఇందులో హీరోగా నటించారు. ప్రముఖ బాలీవుడ్ మేకర్ కరణ్ జోహార్ తన ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ సినిమా కథ మొత్తం మన హైదరాబాద్ నేపథ్యంలోనే సాగడం విశేషం. అయితే, ప్రస్తుతం బాక్సాఫీస్ వసూళ్ల కంటే కూడా ఈ సినిమాలోని ఒక డాన్స్ సీక్వెన్స్ కారణంగా అనన్య పాండే సోషల్ మీడియాలో భారీగా ట్రోలింగ్‌ను ఎదుర్కొంటోంది. వివేక్ సోని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఒక ఫీల్ గుడ్ యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హైదరాబాద్ లొకేషన్స్, ఇక్కడి కల్చర్ చుట్టూ తిరిగే ఈ ప్రేమకథకు థియేటర్లలో యావరేజ్ టాక్ లభించింది. అయితే, సినిమాలో అనన్య పాండే చేసిన భరతనాట్యం సీన్‌కు సంబంధించిన ఒక చిన్న వీడియో క్లిప్ ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతూ వివాదానికి దారితీసింది. సినిమాలోని ఒక సన్నివేశంలో అనన్య పాండే సాంప్రదాయ భరతనాట్యం దుస్తులు ధరించి నృత్యం చేయాల్సి ఉంటుంది. అయితే ఆ సీన్‌లో ఆమె చేసిన పర్ఫార్మెన్స్ తీవ్ర విమర్శలపాలవుతోంది. ఆమె ముఖంలో ఎలాంటి హావభావాలు లేకపోవడమే కాకుండా, ఆమె వేసిన స్టెప్పులు భరతనాట్యంలా కాకుండా విచిత్రమైన గెంతుల్లా ఉన్నాయంటూ నెటిజన్లు మండిపడుతున్నారు.

# సిల్క్ చీరలో.. రా కుమారి!

## అలరిస్తున్న హెబ్బా పటేల్

కుమారి 21ఎఫ్ సినిమా ద్వారా కుర్రకారు హృదయాలను దోచుకున్న హెబ్బా పటేల్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. చిట్టి పొట్టి బట్టలతో క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో అందరి దృష్టిని ఆకట్టుకొని ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది ఈ ముద్దుగుమ్మ. నిజానికి ఈ సినిమాతో భారీ క్రేజ్ అందుకున్నప్పటికీ ఈమె నటించిన తొలి తెలుగు చిత్రం మాత్రం అలా ఎలా?.. రాహుల్ రవీంద్రన్ , వెన్నెల కిషోర్, కృష్ణ భగవాన్ తదితరులు కీలక పాత్రలో వచ్చిన ఈ సినిమా అప్పట్లో పరవాలేదు అనిపించుకుంది. ఇక కుమారి 21ఎఫ్ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇకపోతే ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న హెబ్బా పటేల్ తాజాగా ఈసారి ట్రెడిషనల్ లుక్ లో కనిపించింది. పర్పుల్ కలర్ రా మాంగో బనారసీ సిల్క్ చీర కట్టుకున్న ఈమె తన చీరకట్టుతో అందరినీ ఆకట్టుకుంది. జుట్టును ముడివేసి మల్లెపూలు పెట్టుకున్న ఈమె.. నక్షితో డిజైన్ చేసిన నెక్ చౌకర్ను అలాగే చెవి దుద్దులను ధరించి చాలా సాంప్రదాయంగా కనిపించింది . చాలా రోజుల తర్వాత ఇలా ట్రెడిషనల్ గా కనిపించడంతో అభిమానులు సైతం ఫిదా అవుతున్నారు. ఈ పర్పుల్ కలర్ సిల్క్ చీరకి కాంబినేషన్లో స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించి తన అందాలతో హొయలు పోయింది. ఇంస్టాగ్రామ్ వేదికగా హెబ్బా పటేల్ పంచుకున్న ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుంది. హెబ్బా పటేల్ లేటెస్ట్ ఫోటోస్ చూసిన అభిమానులు క్యూటీ అని, బ్యూటిఫుల్ అని ఇలా తమకు నచ్చిన విధంగా ఆమెపై తమ అభిప్రాయాలను కామెంట్ రూపంలో షేర్ చేస్తున్నారు.



# కొంటెచూపులతో.. షేక్ చేస్తోంది!

## హొయలుపోతున్న శ్రీలీల

టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల పేరు వినబడితే చాలు, కుర్రాళ్ళలో ఒక రకమైన జోష్ కనిపిస్తుంది. అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్న ఈ బ్యూటీ, తన డ్యాన్స్ ఎనర్జీతో వెండితెరపై మ్యాజిక్ చేసింది. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, తనదైన చలాకీతనంతో యూత్ కి బాగా దగ్గరైంది. లేటెస్ట్ గా విడుదలైన కొన్ని ఫోటోల్లో శ్రీలీల తన స్టైలిష్ లుక్ తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. కలర్‌ఫుల్ కాంబినేషన్ లో ఆమె ఇస్తున్న పోజులు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. శ్రీలీల గ్లామర్ పరంగా ఎప్పుడూ టాప్ లోనే ఉంటుంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ లో ఆమె ధరించిన డ్రెస్ ఆమె పర్సనాలిటీకి పక్కాగా సెట్ అయింది. అతిగా మేకప్ లేకుండా, చాలా సింపుల్ గా కనిపిస్తూనే తన కళ్ళతో కొంటెగా ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఫోటోలకు పోజులిచ్చింది. ఇండస్ట్రీలో ఎంతమంది హీరోయిన్లు ఉన్నా, శ్రీలీలకు ఉండే స్పెషల్ ఫ్యాన్ బేస్ వేరు. ఆమె చిరునవ్వు, ఆ చురుకైన చూపులే ఆమెకు అతిపెద్ద ప్లస్ పాయింట్స్ అని చెప్పొచ్చు. గ్లామర్ షో లో కూడా ఒక క్లాస్ టచ్ ఉండటం ఆమె స్పెషాలిటీ.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794